ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 28.05.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 అమలును వేగవంతం చేయాలని 51వ ప్రగతి సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు గాంగ్టక్‌లో సిక్కిం పోలీసులకు ప్రతిష్ఠాత్మక ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్ అవార్డును ప్రదానం చేస్తారు.
3. దేశ సరిహద్దుల నుండి 15 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి న్యూ చండీగఢ్‌లో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాజస్థాన్ రాయల్స్ 47 పరుగుల తేడాతో విజయం సాధించింది.

---------------------------------

**PM - PRAGATI**

న్యూఢిల్లీలో జరిగిన 51వ ప్రగతి సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 అమలును వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాకుండా, నిరంతర పర్యవేక్షణ , ప్రజల భాగస్వామ్యం ద్వారా స్పష్టమైన ఫలితాలను సాధించాలని స్పష్టం చేశారు. వేస్ట్ ప్రాసెసింగ్, గోబర్ధన్ ప్లాంట్లతో పాటు ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని రాష్ట్రాలను కోరారు. ఈ సమావేశంలో 9 రాష్ట్రాలకు చెందిన 30 వేల కోట్ల రూపాయల విలువైన 7 కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మోదీ సమీక్షించారు.

పట్టణ ప్రాంతాలు, నివాస సముదాయాలు, ప్రభుత్వ సంస్థలపై రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటును వేగవంతం చేయాలని, దీనివల్ల విద్యుత్ ఖర్చులు తగ్గి ఇంధన భద్రత లభిస్తుందన్నారు. అలాగే కాలువలపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం ద్వారా నీటి ఆవిరి కాకుండా నిరోధించవచ్చని సూచించారు.వధావన్ పోర్ట్ కేవలం ఒక ఓడరేవుగా కాకుండా, కోస్టల్ షిప్పింగ్, హైవేలు, రైల్వే , ఎయిర్‌పోర్ట్‌లతో అనుసంధానించబడిన మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర నీటి సమస్యల పరిష్కారానికి ఈ ప్రాజెక్ట్ ఒక మోడల్‌గా నిలవాలన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల అమలులో జాప్యం వల్ల ఖర్చులు పెరగడమే కాకుండా, ప్రజలు అభివృద్ధి ఫలాలకు దూరమవుతారని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

-------------------------

**PM-HEATWAVE**

దేశంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలందరూ అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎల్లప్పుడూ శరీరంలో నీటి శాతాన్ని కాపాడుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మంచినీరు తీసుకెళ్లాలని, ఇతరులకు కూడా మంచినీరు అందిస్తూ సహాయం చేయాలని సోషల్ మీడియా ద్వారా సూచించారు. మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లడం తగ్గించాలని, తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. జంతువులు, పక్షుల కోసం ఇళ్లు, బాల్కనీలు, కార్యాలయాల వెలుపల చిన్న పాత్రలలో నీరు ఉంచాలని పిలుపునిచ్చారు.

మరోవైపు, కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ప్రధానమంత్రి మంత్రులతో దేశంలోని వడగాల్పుల పరిస్థితిపై చర్చించారు. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఆయా శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**BYTE : ASHWINI VAISHNAW**

ఢిల్లీ ఎయిమ్స్ మెడిసిన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ నవల్ కిషోర్ విక్రమ్ ఆకాశవాణి వార్తలతో మాట్లాడుతూ.. వడ దెబ్బ తగలకుండా ఉండేందుకు ఎలక్ట్రోలైట్ ద్రవాలు తీసుకోవాలని, మధ్యాహ్న సమయాల్లో బయటకు వెళ్లకూడదని సూచించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

**NSD**

-------------------------

**PREZ - SIKKIM**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు గాంగ్టక్‌లోని పాల్జోర్ స్టేడియంలో సిక్కిం పోలీసులకు ప్రతిష్ఠాత్మక ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్ అవార్డును ప్రదానం చేస్తారు. దేశంలో ఈ గౌరవాన్ని అందుకుంటున్న 15వ రాష్ట్రంగా, ఈశాన్య భారతం నుండి 3వ రాష్ట్రంగా సిక్కిం నిలవనుంది. దేశానికి అందించిన అసాధారణ సేవలు, క్రమశిక్షణ, అంకితభావానికి గుర్తింపుగా ఒక పోలీసు విభాగానికి ఇచ్చే అత్యున్నత అధికారిక గౌరవం ఈ ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌పీ ర్యాంక్ అధికారి నాయకత్వంలో 400 మంది సిక్కిం పోలీసు సిబ్బందితో కూడిన బృందం రాష్ట్రపతి సమక్షంలో పరేడ్‌లో పాల్గొంటుంది.

**NSD**

-------------------------

**PREZ - EID UZ ZUHA**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ భక్తి, త్యాగం, నిస్వార్థ గుణాలకు, ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన, పేద ప్రజలకు , సేవ చేయడానికి ఈ పండుగ ప్రతికని రాష్ట్రపతి ముర్ము అన్నారు. అలాగే, సమాజంలో ప్రేమ, సామరస్యాలను పెంపొందించేందుకు ప్రజలంతా తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు.

**NSD**

-------------------------

**AMIT SHAH - BORDER**

దేశ సరిహద్దుల నుండి 15 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. బికనీర్‌లో జరిగిన భద్రతా సమీక్షా సమావేశానికి అమిత్ షా అధ్యక్షత వహించారు. భారత్-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న రాజస్థాన్ సరిహద్దు జిల్లాలకు సంబంధించిన భద్రతా అంశాలను సమీక్షించారు.

సరిహద్దు ప్రాంతాల్లోని బ్యాంకుల ద్వారా జరిగే లావాదేవీల చట్టపరమైన, ఆర్థికపరమైన నిబంధనలు పాటించడం, మ్యూల్ ఖాతాలు, నకిలీ కంపెనీలను కనిపెట్టడం, నకిలీ ఆధార్ కార్డులను గుర్తించడం, సరిహద్దుల గుండా జరిగే స్మగ్లింగ్‌ను నియంత్రించడం వంటి అదనపు బాధ్యతలను హోం మంత్రిత్వ శాఖ జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. సరిహద్దు జిల్లాలు నేరాలు, డ్రగ్స్ ముఠాల వెనుక ఉన్న వనరులు, వాటి పనితీరు, నెట్‌వర్క్‌లపై అధ్యయనం చేయాలని ఆదేశించినట్లు హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**-------------------------**

**CHOUHAN - KHARIF CAMPAIGN**

న్యూఢిల్లీలో ఈరోజు ఖరీఫ్ ప్రచారం 2026 జాతీయ సదస్సును కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చిస్తారు. వ్యవసాయం, ఉత్పాదకత పెంపు, వాతావరణ స్థితిస్థాపకత , రైతుల శ్రేయస్సుపై దృష్టి సారించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, ICAR ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

**NSD**

**-------------------------**

**JAISHANKAR- UKRAIN FM**

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహాతో సమావేశమై రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పై చర్చించారు. సైప్రస్‌లో యూరోపియన్ యూనియన్ విదేశాంగ మంత్రుల జిమ్నిచ్ ఫోరమ్ సదస్సు జరిగింది. శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాలు, ద్వైపాక్షిక సహకారంపై ఈ సమావేశంలో చర్చించినట్లు జైశంకర్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు.

**NSD**

-------------------------

**WB - FENCING**

భారత్-బాంగ్లాదేశ్ సరిహద్దులో సరిహద్దు పోస్ట్‌లు ,ముళ్లకంచె మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 142.79 ఎకరాల భూమిని సరిహద్దు భద్రతా దళానికి అప్పగించింది. మే 11న జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశంలో, సరిహద్దు కంచె , సంబంధిత ప్రాజెక్టుల కోసం 45 రోజుల్లోగా 600 ఎకరాల భూమిని బదిలీ చేయాలని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ భూమిని అప్పగించారు.

బీఎస్ఎఫ్ అవుట్‌పోస్ట్‌ల నిర్మాణం , ముళ్లకంచె ఏర్పాటు ద్వారా సరిహద్దు భద్రతను బలోపేతానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి సువేందు అధికారి తెలిపారు. తొలి దశలో భాగంగా మే 20న ఐదు జిల్లాల పరిధిలోని 43 ఎకరాల కొనుగోలు చేసిన భూమిని, అలాగే 31.9 ఎకరాల ప్రభుత్వ భూమి మంజూరు ఉత్తర్వులను బీఎస్ఎఫ్‌కు అందజేశారు.

దేశంలో పశ్చిమ బెంగాల్ అత్యధికంగా బాంగ్లాదేశ్‌తో 2,217 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉందని, రాష్ట్రంలోని సుమారు 1,600 కిలోమీటర్ల సరిహద్దుకు ఇప్పటికే కంచె వేయగా, దాదాపు 600 కిలోమీటర్ల సరిహద్దుకు ఇంకా కంచె వేయాల్సి ఉందని సువేందు అధికారి తెలిపారు.

**NSD**

-------------------------

**NCW - MUSLIM WOMEN**

దేశంలో ముస్లిం మహిళల హక్కులపై జాతీయ మహిళా కమిషన్ ఒక సమగ్ర సిఫార్సుల నివేదికను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు సమర్పించింది. దేశంలోని ముస్లిం మహిళల చట్టపరమైన, సామాజిక, రాజ్యాంగపర హక్కులను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ నివేదికను రూపొందించారు. ముఖ్యంగా వివాహం, విడాకులు, భరణం, పిల్లల సంరక్షణ , వారసత్వ హక్కులపై ఈ నివేదికలో ప్రత్యేక దృష్టి పెట్టారు.

**NSD**

**-------------------------**

**SC COLLEGIUM**

నలుగురు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను, సీనియర్ న్యాయవాది వి. మోహనను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం మే 22, మే 27 తేదీల్లో సమావేశమై ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు ఉన్నారు. వీరిలో ఇద్దరు వచ్చే నెలలో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో జస్టిస్ బి.వి. నాగరత్న మాత్రమే ఏకైక మహిళా న్యాయమూర్తిగా ఉన్నారు. ఇప్పుడు వి. మోహన నియామకంతో మహిళల ప్రాతినిధ్యం మరింత పెరగనుంది.

**NSD**

**-------------------------**

**EVE IMD WEATHER**

రాగల  రెండు నుండి మూడు రోజుల పాటు తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈరోజు ఢిల్లీ, చండీగఢ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కొంకణ్, గోవా, ఒడిశా, పంజాబ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

రాబోయే రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో వేడి వాతావరణం ఉంటుందని ఐఎండీ పేర్కొంది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో తుఫానులు వచ్చే అవకాశం ఉందని, బీహార్, తమిళనాడు, పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రెండు రోజుల్లో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్ ప్రాంతాలలో పిడుగులు, వడగండ్లతో కూడిన తుఫానులు వచ్చే అవకాశం ఉందని అండమాన్ నికోబార్ దీవులు, దక్షిణ కర్ణాటక ప్రాంతాలలో మెరుపులు, ఈదురు గాలులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**-------------------------**

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి న్యూ చండీగఢ్‌లో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాజస్థాన్ రాయల్స్ 47 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 244 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే, ఈ లక్ష్య ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 19.2 ఓవర్లలో కేవలం 196 పరుగులకే ఆలౌట్ అయింది.అంతకుముందు టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో, మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. రేపు జరగనున్న క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. కాగా, అంతకుముందు మంగళవారం ధర్మశాలలో జరిగిన క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను 92 పరుగుల తేడాతో ఓడించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు చేరుకుంది.

**NSD**

**-------------------------**

**SHUKLA MP-I 28.05.2026**

**PREZ - SIKKIM**

President Droupadi Murmu will confer the prestigious President's Police Colour to the Sikkim Police at the Paljor Stadium in Gangtok today. Sikkim will become the 15th state of the country and 3rd from North East to receive this award.

The President's Police Colour is the highest ceremonial honour awarded to a police force in the country in recognition of exceptional service, unwavering discipline, and dedication to the nation.

A contingent of 400 proud Sikkim Police personnel led by a SSP rank officer will take part in the parade in front of the President.

The recognition stands as a proud tribute to the commitment, sacrifice, and professionalism displayed by the brave personnel of Sikkim Police in serving the people and safeguarding the state.

**CB/MANAS/GANGTOK/MAIL/0400**

**SANJIO EP-I 27-05-2026**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has said that heat wave to severe heat wave conditions are expected to continue over central and northwest India during the next two to three days. The Weather Agency has issued red colour warning for heat wave to severe heat wave conditions over East Madhya Pradesh and Vidarbha tomorrow. Heat Wave Conditions are also expected over Delhi, Chandigarh, Rajasthan, Chhattisgarh, Haryana, Himachal Pradesh, Konkan, Goa, Odisha, Punjab, Telangana, and Uttar Pradesh tomorrow. IMD has forecast Hot and Humid weather conditions over Andhra Pradesh, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal during the next two days. While warm night conditions are expected over Odisha tomorrow. Furthermore Dust Storm is expected over Rajasthan and Uttar Pradesh tomorrow.

The Met Department further predicted heavy rainfall very over parts of North East India, Bihar, Tamil Nadu and Puducherry tomorrow. IMD said that Thunderstorms accompanied with Hailstorms are expected over Delhi, Uttar Pradesh, Gangetic West Bengal, Haryana, Chandigarh, Himachal Pradesh, Punjab and Uttarakhand during the next two days. IMD also

predicted thunderstorm accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands and South Interior Karnataka tomorrow.

For Delhi, IMD has predicted that maximum temperature will be around 42 to 44 degrees Celsius tomorrow, while the minimum temperature will hover around 27 to 29 degrees Celsius.

**<><>RISHU/SAMARTH/2017**

**SANJIO EP-I 27-05-2026**

**PM-HEATWAVE with V/C**

Amid rising temperatures in different parts of the country, Prime Minister Narendra Modi has urged citizens to take as many precautions as possible. In a social media post, Mr Modi advised all to keep themselves hydrated and carry water when stepping out of homes. Stressing about increasing difficulties caused by the heat in daily life, Mr Modi said that in such weather, sensitivity becomes a great source of support. He suggested offering a glass of water to anyone who is thirsty. He also asked everyone to keep in touch with family and loved ones to inquire about their well-being, reminding them to drink plenty of water, avoid going out in the harsh afternoon sun, and rest as much as they can. He further directed placing a small vessel filled with water outside homes, balconies, rooftops, shops, or offices, keeping in mind the animals and birds. Mr Modi also appreciated the efforts those who keep water in pitchers outside their homes and shops so that anyone can drink from them. The Prime Minister urged everyone to look after one another with complete sensitivity and compassion in these difficult days. A Report -

***During the Union Cabinet meeting today, the Prime Minister discussed the prevailing heatwave situation with all the Ministers. Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, discussions were held regarding the specific actions that each ministry and department can undertake within their respective domains. He said, steps were deliberated to provide relief and ensure the safety of citizens amidst the heatwave, specifically focusing on the types of facilities and measures that can be implemented.***

**(BYTE : ASHWINI VAISHNAW)**

**https://x.com/ANI/status/2059569109889892793?s=20**

***Speaking exclusively to Akashvani News, Professor at the Department of Medicine in the All India Institute of Medical Sciences in New Delhi Dr Naval Kishore Vikram advised people to take utmost precautions to prevent heat-related illness. He said, people should keep themselves hydrated and take electrolyte-rich fluids including ORS and avoid going out in peak day time.***

**(BYTE - Dr NAVAL K VIKARAM IN NSD PRODUCTION)**

***Medical experts have also advised people to take special care for vulnerable groups such as children, the elderly and individuals with pre-existing health conditions. With Anand Kumar, Anupam Mishra, Akashvani News, Delhi.***

**<><>ANAND/ANUPAM/2019**

**SJA NP-II 27.05.2026**

**JAISHANKAR- UKRAIN FM**

External Affairs Minister S Jaishankar and his Ukrainian counterpart Andrii Sybiha today discussed the ongoing Russia-Ukraine conflict, and efforts aimed at achieving a "comprehensive and lasting peace". The meeting took place on the sidelines of the informal meeting of European Union foreign ministers, known as the Gymnich Forum, in Cyprus.

Jaishankar, in a social media post, described the interaction as a "useful meeting" and said the two sides "exchanged views on the Ukraine conflict" and discussed bilateral cooperation.

**<><><>SJA/PTI/0206 HRS**

**SHUKLA MP-I**
**28.05.2026**
**PM - PRAGATI**

Prime Minister Narendra Modi has emphasised the need for effective implementation of Swachh Bharat Mission 2.0 and underlined that the mission should move beyond infrastructure creation and ensure measurable outcomes through regular monitoring, citizen participation and convergence between various stakeholders. Chairing the 51st PRAGATI Meeting in New Delhi, Mr Modi asked States to expedite the completion of solid waste management-related infrastructure, including waste processing plants and GOBARdhan plants. During the meeting, the Prime Minister

reviewed seven critical infrastructure projects across the Railways, Power and Road sectors covering nine States worth around 30 thousand crore rupees.

While reviewing power sector projects, Prime Minister emphasized the need to accelerate rooftop solar adoption across urban areas, with a special focus on cities, residential clusters and public institutions. He underlined that rooftop solar should be taken up in mission mode to reduce electricity costs, improve energy security and promote clean energy at the household and community level.

While reviewing road and port connectivity projects, it was emphasised that Vadhavan Port should be developed as a model of port-led, multi-modal development, where every major mode of transport is seamlessly integrated to create a future-ready logistics ecosystem. Mr Modi said, the project should not be seen merely as a port, but as a national gateway connected through coastal shipping, inland waterways, dedicated freight corridors, high-speed rail connectivity, highways and airport linkages.

While reviewing Ken-Betwa River Inter-linking Project, Prime Minister observed that Ken-Betwa project should serve as a model for other States to resolve inter-State water issues through cooperation, timely clearances, technology-based monitoring and mission-mode execution. States were encouraged to identify similar opportunities where river-linking, water conservation, groundwater recharge and efficient irrigation can be taken up in an integrated manner to ensure long-term water security.

The Prime Minister also underlined that the delay in the implementation of public projects leads not only to cost escalation but also deprives citizens of timely access to essential facilities and development benefits. He observed that every delay has a direct impact on people's lives, regional growth and public resources. He stressed that Ministries, Departments and States must adopt a more proactive and time-bound approach to resolve pending issues, remove bottlenecks and ensure faster execution.

Prime Minister also emphasized that innovative use of canal networks should be explored, including installation of solar panels along canals and over canals for clean electricity generation. He said, his would help optimize land use, reduce evaporation losses, generate renewable energy and create additional economic value from water infrastructure.

At the beginning of the meeting, the Cabinet Secretary informed that, in pursuance of the directions of the Prime Minister, a system of monthly review of social sector schemes at the State level has also been operationalised. This mechanism aims to ensure regular monitoring, faster resolution of implementation issues and greater accountability at the State and district levels. As part of this initiative, Swachh Bharat Mission has been taken up for review at the State level in the first instance.

**CB/ANUPAM/0407**

**SHUKLA** **MP-I** **28.05.2026**

**WB - FENCING**

West Bengal government has handed over 142.79 acre of land to the BSF for setting up outposts and barbed-wire fencing infrastructure along the India-Bangladesh border. The handover is part of the BJP government's decision, taken at its first cabinet meeting on May 11, to transfer 600 acre of land within 45 days for border fencing and related infrastructure projects. In a social media post, Chief Minister Suvendu Adhikari said that West Bengal government has initiated intensified measures to strengthen border security by facilitating construction of BSF outposts and barbed-wire fencing, further enhancing security in the border areas. He also shared a district-wise chart detailing the land transferred to the BSF across nine districts. As part of the first phase of the initiative, 43 acre of purchased land across five districts and sanction orders for 31.9 acres of vested land were handed over to the BSF on May 20. West Bengal shares a 2,217-km border with Bangladesh, the longest among Indian states. According to Mr Adhikari, around 1,600 km of the border in the state has already been fenced, while nearly 600 km remains uncovered.

**CB/SJA/PTI/0418**

**SHUKLA** **MP-I** **28.05.2026**

**PREZ - EID UZ ZUHA**

President Droupadi Murmu has greeted the people on the occasion of Eid-Uz-Zuha. In her message, the President said that the festival symbolizes devotion, sacrifice and selflessness. President Murmu said that the festival also inspires the citizens to serve humanity, particularly those

who are less privileged. She further urged the citizens to strengthen the resolve to promote love and harmony in the society.

**CB/ANUPAM/SAMARTH/0422**

**SHUKLA MP-I 28.05.2026**
**SC COLLEGIUM**

Supreme Court collegium has recommended the elevation of chief justices of four high courts and senior advocate V Mohana as judges of the apex court. According to a statement uploaded on the top court's website, the collegium, headed by Chief Justice of India Surya Kant, held its meetings on May 22 and May 27. It has recommended the elevation of Chief Justice of Punjab and Haryana High Court Sheel Nagu, Chief Justice of Bombay High Court Shree Chandrashekhar, Chief Justice of Madhya Pradesh High Court Sanjeev Sachdeva, Chief Justice of the High Court of Jammu and Kashmir and Ladakh Arun Palli and Ms Mohana as judges of the top court. The apex court presently has 32 judges, including the CJI. Two sitting judges of the top court are set to retire next month. Currently, Justice B V Nagarathna is the lone woman judge in the apex court. Ms Mohana's appointment as a judge of the apex court will add to women's representation on the bench.

Recently, the government had promulgated an ordinance to increase the strength of the Supreme Court from the present 34 judges to 38, including the CJI.

**CB/SJA/PTI/0432**

**SHUKLA MP-II 28.05.2026**
**IPL CRICKET**

In IPL Cricket, Rajasthan Royals defeated Sunrisers Hyderabad by 47 runs in the eliminator match in New Chandigarh, last night. Rajasthan Royals set the target of 244 runs against Sunrisers Hyderabad. In reply, Sunrisers Hyderabad could score only 196 runs in 19.2 overs. Put into bat, Rajasthan Royals posted 243 runs for the loss of 8 wickets in stipulated 20 overs. Earlier, Sunrisers Hyderabad won the toss and elected to field. Vaibhav Sooryavanshi has been adjudged as the PLAYER OF THE MATCH.

Tomorrow, Rajasthan Royals will take on Gujarat Titans in Qualifier 2, for a place in the final. The final match will be played on Sunday at Narendra Modi Stadium in Ahmedabad.

Earlier, Royal Challengers Bengaluru stormed into the final beating Gujarat Titans by 92 runs in the Qualifier one match at Dharamshala on Tuesday.

**VISHAL/NET/CB/0432**

**SHUKLA MP-I 28.05.2026**

**NCW - MUSLIM WOMEN**

The National Commission for Women has submitted a comprehensive recommendatory report on Rights of Muslim Women in India to the Ministry of Home Affairs, Ministry of Women and Child Development, and Ministry of Minority Affairs. The submission follows an extensive national-level consultation aimed at strengthening the legal, social, and constitutional rights of Muslim women in the country. The Commission observed that while constitutional safeguards and recent legal reforms have contributed significantly towards advancing women’s rights, there is more substantial scope to strengthen legal awareness. This will help to improve access to justice, and bring greater clarity and consistency through progressive codification of personal laws. Particular emphasis was placed on issues relating to marriage, divorce, maintenance, custody, and inheritance. The consultation also examined key legislations governing Muslim women’s rights, including the Muslim Personal Law (Shariat) Application Act, 1937, the Dissolution of Muslim Marriages Act, 1939, the Muslim Women (Protection of Rights on Divorce) Act, 1986 and the Muslim Women (Protection of Rights on Marriage) Act, 2019.

**CB/ANUPAM/RISHU/0445**

**SHUKLA MP-I**
**28.05.2026**

**CHOUHAN - KHARIF CAMPAIGN**

Union Minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan will inaugurate the National Conference on Agriculture for Kharif Campaign 2026 in New Delhi today. The two-day programme will include thematic discussions, state-wise participation, group deliberations and presentations on critical issues relating to agriculture and allied sectors.

The Ministry of Agriculture and Farmers Welfare said that the conference is aimed at deliberating strategies for the forthcoming Kharif season with a focus on sustainable agriculture, enhanced productivity, climate resilience, infrastructure strengthening and farmer prosperity. It added that the conference will bring together senior officials from the Central Government, State Governments, ICAR, agricultural institutions and other stakeholders to discuss key priorities and coordinated action for the Kharif season.

The event will provide a platform for discussions focussed on Kharif preparedness, agricultural productivity, climate-resilient agriculture, natural farming, pulses and oilseeds production, digital agriculture, agricultural finance, and risk management.

**CB/ANUPAM/SAMARTH/0458**

**SHUKLA MP-I 28.05.2026**

**AMIT SHAH - BORDER**

Union Home Minister Amit Shah has directed authorities to strictly enforce 'zero tolerance' policy towards illegal constructions within 15 km of the country's borders and demolish all such structures that have come up over the years. Chairing a security review meeting in Bikaner, Mr Shah assessed security related issues concerning the border districts of Rajasthan along the India-Pakistan border. Home Ministry has assigned enhanced responsibility to the district magistrates to ensure legal and financial compliance of banking transactions in the border areas by all banks, verify big business establishments, examine their funding sources, track mule accounts and false companies, identify fake Aadhaar cards and control cross-border smuggling. In a statement, the home ministry said the border districts have been directed to carry out an in-depth study of the sources, patterns and networks behind crimes and the drug menace, and to develop lasting solutions so that these problems do not resurface. Mr Shah stressed formulating a 360-degree security cover for every border district involving citizens, state machinery and security agencies. He underscored the importance of a coordinated approach to border management involving the BSF, CBDT, NCB and the state machinery to address issues of infiltration, narcotics smuggling, encroachment, terror financing and other trans-border crimes. Emphasis was also laid on the successful implementation of the Vibrant Villages Programme (VVP)-II for

strengthening last mile governance, curbing economic crimes, fulfilling infrastructural gaps and supporting border population. At the meeting, Mr Shah also directed to ensure 100 per cent saturation of all government schemes in the border villages, and called for the effective use of the '1930' call centre to tackle cybercrimes.

**PIB/PTI/0625**